# ద్వితీయోపదేశ కాండము 28వ అధ్యాయము

## యెహోవామాట వినిన ఆయన ఆశీర్వదించును

1 నీవు నీ దేవుడైన యెహోవా మాట శ్రద్ధగా విని నేడు నేను నీకు ఆజ్ఞాపించుచున్న ఆయన ఆజ్ఞలనన్నిటిని అనుసరించి నడుచు
కొనిన యెడల నీ దేవుడైన యెహోవా భూమిమీదనున్న సమస్త జనములకంటె నిన్ను హెచ్చించును. 2 నీవు నీ దేవుడైన యెహోవా
మాట వినిన యెడల ఈ దీవెనలన్నియు నీమీదికి వచ్చి నీకు ప్రాప్తించును. 3 నీవు పట్టణములో దీవింపబడదువు; పొలములో దీవింప
బడుదువు; 4 నీ గర్భఫలము నీ భూఫలము నీ పశువుల మందలు నీ దుక్కిటెద్దులు నీ గొఱ్ఱెమేకల మందలు దీవింపబడును; 5 నీ
గంపయు పిండి పిసుకు నీ తొట్టియు దీవింపబడును. 6 నీవు లోపలికి వచ్చునప్పుడు దీవింపబడుదువు; వెలుపలికి వెళ్లునప్పుడు
దీవింపబడుదువు. 7 నీ మీదపడు నీ శత్రువులను యెహోవా నీయెదుట హతమగునట్లు చేయును; వారొక త్రోవను నీ మీదికి బయలు
దేరి వచ్చి యేడు త్రోవల నీ యెదుట నుండి పారిపోవుదురు. 8 నీ కొట్లలోను నీవు చేయు ప్రయత్నములన్నిటిలోను నీకు దీవెన కలుగు
నట్లు యెహోవా ఆజ్ఞాపించును. నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న దేశములో ఆయన నిన్ను ఆశీర్వదించును. 9 నీవు నీ దేవుడైన
యెహోవా ఆజ్ఞల ననుసరించి ఆయన మార్గములలో నడుచుకొనిన యెడల యెహోవా నీకు ప్రమాణము చేసియున్నట్లు ఆయన తనకు
ప్రతిష్ఠితజనముగా నిన్ను స్థాపించును. 10 భూప్రజలందరు యెహోవా నామమున నీవు పిలువబడుచుండుటచూచి నీకు భయపడుదురు.
11 మరియు యెహోవా నీకిచ్చెదనని నీ పితరులతో ప్రమాణము చేసిన దేశమున యెహోవా నీ గర్భఫల విషయములోను నీ పశువుల
విషయములోను నీ నేలపంట విషయములోను నీకు సమృద్ధిగా మేలు కలుగజేయును. 12 యెహోవా నీ దేశము మీద వర్షము దాని
కాలమందు కురిపించుటకును నీవు చేయు కార్యమంతటిని ఆశీర్వదించుటకును, ఆకాశమును తన మంచి ధననిధిని తెరచును. నీవు
అనేక జనములకు అప్పిచ్చెదవు కాని అప్పు చేయవు 13 నేడు నేను మికాజ్ఞాపించు మాటలన్నిటిలో దేని విషయములోను కుడికిగాని
యెడమకుగాని తొలగి 14 అన్యుల దేవతలను అనుసరింపకయు వాటిని పూజింపకయు నున్న యెడల, నీవు అనుసరించి నడుచుకొన
వలెనని నేడు నేను నీకాజ్ఞాపించుచున్న నీ దేవుడైన యెహోవా ఆజ్ఞలను విని వాటిని అనుసరించి గైకొనినయెడల, యెహోవా నిన్ను
తలగా నియమించునుగాని తోకగా నియమింపబడు. నీవు పైవాడవుగా ఉందువుగాని క్రిందివాడవుగా ఉండవు.

**Deuteronomy 28 :** ***The blessings for obedience.*** 28:1 And it shall come to pass, if thou shalt hearken diligently unto the voice of the LORD thy God, to observe *and* to do all his commandments which I command thee this day, that the LORD thy God will set thee on high above all nations of the earth: 28:2 And all these blessings shall come on thee, and overtake thee, if thou shalt hearken unto the voice of the LORD thy God. 28:3 Blessed *shalt* thou *be* in the city, and blessed *shalt* thou *be* in the field. 28:4 Blessed *shall be* the fruit of thy body, and the fruit of thy ground, and the fruit of thy cattle, the increase of thy kine, and the flocks of thy sheep. 28:5 Blessed *shall be* thy basket and thy store. 28:6 Blessed *shalt* thou *be* when thou comest in, and blessed *shalt* thou *be* when thou goest out. 28:7 The LORD shall cause thine enemies that rise up against thee to be smitten before thy face: they shall come out against thee one way, and flee before thee seven ways. 28:8 The LORD shall command the blessing upon thee in thy storehouses, and in all that thou settest thine hand unto; and he shall bless thee in the land which the LORD thy God giveth thee. 28:9 The LORD shall establish thee an holy people unto himself, as he hath sworn unto thee, if thou shalt keep the commandments of the LORD thy God, and walk in his ways. 28:10 And all people of the earth shall see that thou art called by the name of the LORD; and they shall be afraid of thee. 28:11 And the LORD shall make thee plenteous in goods, in the fruit of thy body, and in the fruit of thy cattle, and in the fruit of thy ground, in the land which the LORD sware unto thy fathers to give thee. 28:12 The LORD shall open unto thee his good treasure, the heaven to give the rain unto thy land in his season, and to bless all the work of thine hand: and thou shalt lend unto many nations, and thou shalt not borrow. 28:13 And the LORD shall make thee the head, and not the tail; and thou shalt be above only, and thou shalt not be beneath; if that thou hearken unto the commandments of the LORD thy God, which I command thee this day, to observe and to do *them:* 28:14 And thou shalt not go aside from any of the words which I command thee this day, to the right hand, or *to* the left, to go after other gods to serve them.

## యెహోవా మాట విననియెడల శాపములు

15 నేను నేడు నీకాజ్ఞాపించు ఆయన సమస్తమైన ఆజ్ఞలను కట్టడలను నీవు అనుసరించి నడుచుకొనవలెనని నీ దేవుడైన
యెహోవా సెలవిచ్చినమాట విననియెడల ఈ శాసములన్నియు నీకు సంభవించును. 16 పట్టణములో నీవు శపింపబడుదువు; పొలములో
నీవు శపింపబడుదువు; 17 నీ గంపయు పిండి పిసుకు నీ తొట్టియు శపింపబడును; 18 నీ గర్భఫలము నీ భూమి పంట నీ ఆవులు
నీ గొఱ్ఱె మేకల మందుల శపింపబడును; 19 నీవు లోపలికి వచ్చునప్పుడు శపింపబడుదువు; వెలుపలికి వెళ్లునప్పుడు శపింపబడుదువు.
20 నీవు నన్ను విడిచి చేసిన నీ దుష్కార్యములచేత నీవు హతము చేయబడి వేగముగా నశించువరకు, నీవు చేయబూనుకొను కార్యము

లన్నిటి విషయములోను యెహోవా శాపమును కలవరమును గద్దింపును నీ మీదికి తెప్పించును. 21 నీవు స్వాధీనపరచుకొనబోవు
దేశములో నుండకుండ నిన్ను క్షీణింపజేయువరకు యెహోవా తెగులు నిన్ను వెంటాడును .22 యెహోవా క్షయరోగముచేతను జ్వరము
చేతను మంటచేతను మహాతాపముచేతను ఖడ్గము చేతను కంకికాటుకచేతను బూజుచేతను నిన్ను కొట్టును; నీవు నశించువరకు అవి
నిన్ను తరుమును. 23 నీ తలపైని ఆకాశము ఇత్తడివలె ఉండను, నీ క్రిందనున్న నేల యినుమువలె ఉండును. 24 యెహోవా నీ దేశపు
వర్షమును ధూళిగా బుగ్గిగాను చేయును; నీవు నశించువరకు అది ఆకాశమునుండి నీ మీదికి వచ్చును. 25 యెహోవా నీ శత్రువుల
యెదుట నిన్ను ఓడించును. ఒక్కమార్గమున వారి యెదుటికి నిన్ను ఓడించును. ఒక్కమార్గమున వారి యెదుటికి బయలుదేరి నీవు యేడు
మార్గముల వారి యెదుటనుండి పారిపోయి, భూరాజ్యములన్నిటిలోనికి యిటు అటు చెదరగొట్టబడుదువు. 26 నీ కళేబరము సకలమైన
ఆకాశపక్షులకును భూజంతువులకును ఆహారమగును; వాటిని బెదరించు వాడెవడును ఉండడు. 27 యెహోవా ఐగుప్తు పుంటిచేతను
మూలవ్యాధిచేతను కుష్ఠుచేతను గజ్జిచేతను నిన్ను బాధించును; నీవు వాటిని పోగొట్టుకొనజాలకుందువు. 28 వెఱ్ఱితనముచేతను గ్రుడ్డి
తనముచేతను హృదయ విస్మయము చేతను యెహోవా నిన్ను బాధించును. 29 అప్పుడు గ్రుడ్డివాడు చీకటిలో తడువులాడు రీతిగా నీవు
మధ్యాహ్నమందు తడువులాడుదువు; నీ మార్గములను వర్ధిల్లచేసికొనలేవు; నీవు హింసింపబడి నిత్యమును దోచుకొనబడెదవు; నిన్ను
తప్పించువాడెవడును లేకపోవును, 30 స్త్రీని ప్రధానము చేసికొందువుగాని వేరొకడు ఆమెను కూడును. ఇల్లు కట్టుదువుగాని దానిలో
నివసింపవు. ద్రాక్షతోట నాటుదువుగాని దాని పండ్లు తినవు. 31 నీ యెద్దు నీ కన్నుల యెదుట వధింపబడునుగాని దాని మాంసము
నీవు తినవు. నీ గాడిద నీ యెదుట నుండి బలాత్కారముచేత కొనిపోబడి నీయొద్దకు మరల తేబడదు. నీ గొఱ్ఱెమేకలు నీ శత్రువులకు
ఇయ్యబడును, నిన్ను రక్షించువాడెవడును ఉండడు. 32 నీ కుమారులును నీ కుమార్తెలును అన్యజననమునకు ఇయ్యబడుదురు. వారి
నిమిత్తము నీ కన్నులు దినమెల్లచూచి చూచి క్షీణించిపోవునుగాని నీచేత నేమియు కాకపోవును. 33 నీవెరుగని జనము నీ పొలము
పంటను నీ కష్టార్జితమంతయు తినివేయును. నీవు హింసను బాధను మాత్రమే నిత్యము పొందుదువు. 34 నీ కన్నుల యెదుట జరుగు
దానిని చూచుట వలన నీకు వెఱ్ఱియెత్తును. 35 యెహోవా నీ అరకాలు మొదలుకొని నీ నడినెత్తివరకు మోకాళ్లమిదను తొడల మీదను
కుదరని చెడుపుండ్లు పుట్టించి నిన్ను బాధించును. 36 యెహోవా నిన్నును నీవు నీమీద నియమించుకొను నీ రాజును, నీవేగాని నీ
పితరులేగాని యెరుగని జనమున కప్పగించును. అక్కడ నీవు కొయ్యదేవతలను రాతిదేవతలను పూజించెదవు37 యెహోవా నిన్ను చెదర
గొట్టు చోటి ప్రజలలో విస్మయమునకు సామెతకు, నిందకు హేతువైయుందువు. 38 విస్తారమైన విత్తనములు పొలములోనికి తీసికొని
పోయి కొంచెమే యింటికి తెచ్చుకొందువు; ఏలయనగా మిడతలుదాని తినివేయును. 39 ద్రాక్షతోటలను నీవు నాటి బాగుచేయుదువుగాని
ఆ ద్రాక్షలరసమును త్రాగవు, ద్రాక్షపండ్లను సమకూర్చుకొనవు; ఏలయనగా పురుగువాటిని తినివేయును. 40 ఒలీవ చెట్లు నీ సమస్త
ప్రాంతములలో నుండును గాని తైలముతో తలనంటుకొనవు; నీ ఒలీవకాయలు రాలిపోవును. 41 కుమారులను కుమార్తెలను కందువు
గాని వారు నీయొద్ద నుండరు, వారు చెరపట్టబడుదురు. 42 మిడతల దండు నీ చెట్లన్నిటిని నీ భూమి పంటను ఆక్రమించుకొనును.
43 నీ మధ్యనున్న పరదేశి నీ కంటె మిక్కిలి హెచ్చగును నీవు మిక్కిలి తగ్గిపోదువు. 44 అతడు నీకు అప్పిచ్చునుగాని నీవు అతనికి
అప్పియ్యలేవు. అతడు తలగానుండును నీవు తోకగా నుందువు.

***The curses for disobedience.*** 28:15 But it shall come to pass, if thou wilt not hearken unto the voice of the LORD thy
God, to observe to do all his commandments and his statutes which I command thee this day; that all these curses shall come
upon thee, and overtake thee: 28:16 Cursed *shalt* thou *be* in the city, and cursed *shalt* thou *be* in the field. 28:17 Cursed *shall be*
thy basket and thy store. 28:18 Cursed *shall be* the fruit of thy body, and the fruit of thy land, the increase of thy kine, and the
flocks of thy sheep. 28:19 Cursed *shalt* thou *be* when thou comest in, and cursed *shalt* thou *be* when thou goest out. 28:20 The
LORD shall send upon thee cursing, vexation, and rebuke, in all that thou settest thine hand unto for to do, until thou be
destroyed, and until thou perish quickly; because of the wickedness of thy doings, whereby thou hast forsaken me. 28:21 The
LORD shall make the pestilence cleave unto thee, until he have consumed thee from off the land, whither thou goest to possess it.
28:22 The LORD shall smite thee with a consumption, and with a fever, and with an inflammation, and with an extreme burning,
and with the sword, and with blasting, and with mildew; and they shall pursue thee until thou perish. 28:23 And thy heaven that *is*
over thy head shall be brass, and the earth that is under thee *shall be* iron. 28:24 The LORD shall make the rain of thy land
powder and dust: from heaven shall it come down upon thee, until thou be destroyed. 28:25 The LORD shall cause thee to be
smitten before thine enemies: thou shalt go out one way against them, and flee seven ways before them: and shalt be removed
into all the kingdoms of the earth. 28:26 And thy carcase shall be meat unto all fowls of the air, and unto the beasts of the earth,
and no man shall fray *them* away. 28:27 The LORD will smite thee with the botch of Egypt, and with the emerods, and with the
scab, and with the itch, whereof thou canst not be healed. 28:28 The LORD shall smite thee with madness, and blindness, and
astonishment of heart: 28:29 And thou shalt grope at noonday, as the blind gropeth in darkness, and thou shalt not prosper in thy
ways: and thou shalt be only oppressed and spoiled evermore, and no man shall save *thee.* 28:30 Thou shalt betroth a wife, and
another man shall lie with her: thou shalt build an house, and thou shalt not dwell therein: thou shalt plant a vineyard, and shalt
not gather the grapes thereof. 28:31 Thine ox *shall be* slain before thine eyes, and thou shalt not eat thereof: thine ass *shall be*
violently taken away from before thy face, and shall not be restored to thee: thy sheep *shall be* given unto thine enemies, and thou
shalt have none to rescue *them.* 28:32 Thy sons and thy daughters *shall be* given unto another people, and thine eyes shall look,

and fail *with longing* for them all the day long: and *there shall be* no might in thine hand. 28:33 The fruit of thy land, and all thy labours, shall a nation which thou knowest not eat up; and thou shalt be only oppressed and crushed alway: 28:34 So that thou shalt be mad for the sight of thine eyes which thou shalt see. 28:35 The LORD shall smite thee in the knees, and in the legs, with a sore botch that cannot be healed, from the sole of thy foot unto the top of thy head. 28:36 The LORD shall bring thee, and thy king which thou shalt set over thee, unto a nation which neither thou nor thy fathers have known; and there shalt thou serve other gods, wood and stone. 28:37 And thou shalt become an astonishment, a proverb, and a byword, among all nations whither the LORD shall lead thee. 28:38 Thou shalt carry much seed out into the field, and shalt gather *but* little in; for the locust shall consume it. 28:39 Thou shalt plant vineyards, and dress *them,* but shalt neither drink *of* the wine, nor gather *the grapes;* for the worms shall eat them. 28:40 Thou shalt have olive trees throughout all thy coasts, but thou shalt not anoint *thyself* with the oil; for thine olive shall cast *his fruit.* 28:41 Thou shalt beget sons and daughters, but thou shalt not enjoy them; for they shall go into captivity. 28:42 All thy trees and fruit of thy land shall the locust consume. 28:43 The stranger that *is* within thee shall get up above thee very high; and thou shalt come down very low. 28:44 He shall lend to thee, and thou shalt not lend to him: he shall be the head, and thou shalt be the tail.

## యెహోవా మాట విననియెడల నాశనము

45 నీవు నాశనము చేయబడువరకు ఈ శాపము లన్నియు నీమీదికి వచ్చి నిన్ను తరిమి నిన్ను పట్టుకొనును, ఏలయనగా
నీ దేవుడైన యెహోవా నీ కాజ్ఞాపించిన ఆయన ఆజ్ఞలను ఆయన కట్టడలను అనుసరించి నడుచుకొనునట్లు నీవు ఆయన మాట వినలేదు.
46 మరియు అవి చిరకాలమువరకు నీ మీదను నీ సంతానముమీదను సూచనగాను విస్మయకారణముగాను ఉండును. 47 నీకు సర్వ
సమృద్ధి కలిగియుండియు నీవు సంతోషముతోను హృదయానందముతోను నీ దేవుడైన యెహోవాకు నీవు దాసుడవు కాలేదు 48 గనుక
ఆకలి దప్పులతోను వస్త్రహీనతతోను అన్ని లోపములతోను యెహోవా నీ మీదికి రప్పించు నీ శత్రువులకు దాసుడవగుదువు. వారు నిన్ను
నశింపజేయువరకు నీ మెడమీద ఇనుపకాడి యుంచుదురు. 49 యెహోవా దూరమైయున్న భూదిగంతమునుండి ఒక జనమును,
అనగా నీకు రాని భాష కలిగిన జనమును, 50 క్రూరముఖము కలిగి వృద్ధులను యౌవనస్థులను కటాక్షింపని జనమును గద్ద యెగిరి
వచ్చునట్లు నీ మీదికి రప్పించును. 51 నిన్ను నశింపజేయువరకఉ నీ పశువులను నీ పొలముల ఫలములను వారు తినవేతురు నిన్ను
నశింపజేయు వరకు ధాన్యమునేగాని ద్రాక్షారసమునేగాని తైలమునేగాని పశువుల మందలనేగాని గొఱ్ఱమేకమందలనేగాని నీకు నిలువ
నియ్యరు. 52 మరియు నీవు ఆశ్రయించిన ఉన్నత ప్రాకారములుగల నీ కోటలు పడువరకును నీ దేశమందతటను నీ గ్రామము
లన్నిటిలోను వారు నిన్ను ముట్టడి వేయుదురు. నీ దేవుడైన యెహోవా నీకిచ్చిన నీ దేశమందతంటను నీ గ్రామములన్నిటిలోను వారు
నిన్ను ముట్టడి చేయుదురు. 53 అప్పుడు ముట్టడిలోను నీ శత్రువులు నిన్ను పెట్టు ఇబ్బందిలోను నీ గర్భఫలమును, అనగా నీ దేవుడైన
యెహోవా నీకిచ్చిన నీ కుమారులయొక్కయు నీ కుమార్తెలయొక్కయు మాంసమును తిందువు. 54 మీలో బహు మృదువైన స్వభావ
మును అతి సుకుమారమునుగల మనుష్యుని కన్ను తన సహోదరుని యెడలను తన కౌగిటి భార్య యెడలను తాను చంపక విడుచు తన
కడమపిల్లల యెడలను చెడ్డదైనందున 55 అతడు తాను తిను తన పిల్లలమాంసములో కొంచెమైనను వారిలో నెవనికిని పెట్టడు;
ఏలయనగా మీ శత్రువులు మీ గ్రామములన్నిటియందు మిమ్మును ఇరుకు పరుచుట వలనను ముట్టడి వేయుటవలనను వానికి మిగిలిన
దేమియు ఉండదు. 56 నీ గ్రామములలో నీ శత్రువులు నిన్ను ఇరుకుపరుచుట వలనను ముట్టడిచేయుటవలనను ఏమియు లేకపోవుట
చేత మీలో మృదుత్వమును అతి సుకుమారమును కలిగి మృదుత్వముచేతను అతి సుకుమారముచేతను 57 నేలమీద తన అరకాలు
మోప తెగింపని స్త్రీ తన కాళ్లమధ్యనుండి పడు మావిని తాను కనబోవు పిల్లలను తాను రహస్యముగా తినవలెనని తన కౌగిటి పెనిమిటి
యెడలనైనను తన కుమారుని యెడలనైనను తన కుమార్తె యెడలనైనను కటాక్షము చూపకపోవును. 58 నీవుజాగ్రత్తపడి
యీగ్రంథములో వ్రాయబడిన యీ ధర్మశాస్త్రవాక్యములన్నిటిని అనుసరించి గైకొనుచు, నీ దేవుడైన యెహోవా అను ఆ మహిమగల
భీకరమైన నామమునకు భయపడనియెడల 59 యెహోవా నీకును నీ సంతతికిని ఆశ్చర్యమైన తెగుళ్లను కలుగజేయును. అవి దీర్ఘకాల
ముండు గొప్ప తెగుళ్లును చెడ్డరోగములునైయుండను. 60 నీవు భయపడిన ఐగుప్తు క్షయవ్యాధులన్నిటిని ఆయన నీ మీదికి తెప్పించును;
అవి నిన్ను వెంటాడును. 61 మరియు నీవు నశించువరకు ఈ ధర్మశాస్త్ర గ్రంథములో వ్రాయబడని ప్రతి రోగమును ప్రతి తెగులును
ఆయన నీకు కలుగజేయును. 62 నీవు నీ దేవుడైన యెహోవా మాట వినలేదు గనుక ఆకాశనక్షత్రములవలె విస్తారములైన మీరు,
లెక్కకు తక్కువై కొద్దిమందే మిగిలియుందురు. 63 కాబట్టి మీకు మేలు చేయుచు మిమ్మును విస్తరింపజేయుటకు మీ దేవుడైన యెహోవా
మీయందు ఎట్లు సంతోషించెనో అట్లు మిమ్మును నశింపజేయుటకును మిమ్ము సంహరించుటకును యెహోవా సంతోషించును గనుక
నీవు స్వాధీనపరచుకొనుటకు ప్రవేశించుచున్న దేశములోనుండి పెల్లగింపబడుదువు. 64 దేశముయొక్క యీ కొనమొదలు కొని ఆ
కొనవరకు ను సమస్తజనములలోనికి యెహోవా నిన్ను చెదరగొట్టును. అక్కడ నీవైనను నీ పితరులైనను ఎరుగని కొయ్యవియు రాతివియు
నైన అన్యదేవతలను పూజింతువు. 65 ఆ జనములలో నీకు నెమ్మది కలుగదు. అక్కడ యెహోవా హృదయకంపమును నేత్ర క్షీణతయు

మనోవేదనయు నీకు కలుగజేయును. 66 నీకు ఎల్లప్పుడును ప్రాణభయము కలిగియుండును. 67 నీవు రేయింబగళ్లు భయపడుదువు. నీ ప్రాణము నీకు దక్కునను నమ్మకము నీకేమియు ఉండదు. నీ హృదయములో పుట్టు భయముచేతను, నీ కన్ను చూచువాటిచేతను ఉదయమున - అయ్యో యెప్పుడు సాయంకాలమగునా అనియు, సాయంకాలమున - అయ్యో యెప్పుడు ఉదయమగనా అనియు అను కొందువు. 68 మరియు నీవు మరి ఎప్పుడును దీనిని చూడకూడదని నేను నీతో చెప్పిన మార్గమున యెహోవా ఐగుప్తునకు ఓడలమీద నిన్ను మరల రప్పించును. అక్కడ మీరు దాసులగాను దాసీలగాను నీ శత్రువులకు మిమ్మును అమ్మజూపు కొనువారందరుగా మిమ్మును కొనువాడొకడైన నుండడు.

***Their ruin, if disobedient.*** 28:45 Moreover all these curses shall come upon thee, and shall pursue thee, and overtake thee, till thou be destroyed; because thou hearkenedst not unto the voice of the LORD thy God, to keep his commandments and his statutes which he commanded thee: 28:46 And they shall be upon thee for a sign and for a wonder, and upon thy seed for ever. 28:47 Because thou servedst not the LORD thy God with joyfulness, and with gladness of heart, for the abundance of all *things;* 28:48 Therefore shalt thou serve thine enemies which the LORD shall send against thee, in hunger, and in thirst, and in nakedness, and in want of all *things:* and he shall put a yoke of iron upon thy neck, until he have destroyed thee. 28:49 The LORD shall bring a nation against thee from far, from the end of the earth, *as swift* as the eagle flieth; a nation whose tongue thou shalt not understand; 28:50 A nation of fierce countenance, which shall not regard the person of the old, nor shew favour to the young: 28:51 And he shall eat the fruit of thy cattle, and the fruit of thy land, until thou be destroyed: which *also* shall not leave thee *either* corn, wine, or oil, *or* the increase of thy kine, or flocks of thy sheep, until he have destroyed thee. 28:52 And he shall besiege thee in all thy gates, until thy high and fenced walls come down, wherein thou trustedst, throughout all thy land: and he shall besiege thee in all thy gates throughout all thy land, which the LORD thy God hath given thee. 28:53 And thou shalt eat the fruit of thine own body, the flesh of thy sons and of thy daughters, which the LORD thy God hath given thee, in the siege, and in the straitness, wherewith thine enemies shall distress thee: 28:54 *So that* the man *that is* tender among you, and very delicate, his eye shall be evil toward his brother, and toward the wife of his bosom, and toward the remnant of his children which he shall leave: 28:55 So that he will not give to any of them of the flesh of his children whom he shall eat: because he hath nothing left him in the siege, and in the straitness, wherewith thine enemies shall distress thee in all thy gates. 28:56 The tender and delicate woman among you, which would not adventure to set the sole of her foot upon the ground for delicateness and tenderness, her eye shall be evil toward the husband of her bosom, and toward her son, and toward her daughter, 28:57 And toward her young one that cometh out from between her feet, and toward her children which she shall bear: for she shall eat them for want of all *things* secretly in the siege and straitness, wherewith thine enemy shall distress thee in thy gates. 28:58 If thou wilt not observe to do all the words of this law that are written in this book, that thou mayest fear this glorious and fearful name, THE LORD THY GOD; 28:59 Then the LORD will make thy plagues wonderful, and the plagues of thy seed, *even* great plagues, and of long continuance, and sore sicknesses, and of long continuance. 28:60 Moreover he will bring upon thee all the diseases of Egypt, which thou wast afraid of; and they shall cleave unto thee. 28:61 Also every sickness, and every plague, which *is* not written in the book of this law, them will the LORD bring upon thee, until thou be destroyed. 28:62 And ye shall be left few in number, whereas ye were as the stars of heaven for multitude; because thou wouldest not obey the voice of the LORD thy God. 28:63 And it shall come to pass, *that* as the LORD rejoiced over you to do you good, and to multiply you; so the LORD will rejoice over you to destroy you, and to bring you to nought; and ye shall be plucked from off the land whither thou goest to possess it. 28:64 And the LORD shall scatter thee among all people, from the one end of the earth even unto the other; and there thou shalt serve other gods, which neither thou nor thy fathers have known, *even* wood and stone. 28:65 And among these nations shalt thou find no ease, neither shall the sole of thy foot have rest: but the LORD shall give thee there a trembling heart, and failing of eyes, and sorrow of mind: 28:66 And thy life shall hang in doubt before thee; and thou shalt fear day and night, and shalt have none assurance of thy life: 28:67 In the morning thou shalt say, Would God it were even! and at even thou shalt say, Would God it were morning! for the fear of thine heart wherewith thou shalt fear, and for the sight of thine eyes which thou shalt see. 28:68 And the LORD shall bring thee into Egypt again with ships, by the way whereof I spake unto thee, Thou shalt see it no more again: and there ye shall be sold unto your enemies for bondmen and bondwomen, and no man shall buy *you.*